RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | ఆదివారం | 12.05.2024

సంపుటి : 1 | సంచిక : 309 | పేజీలు : 4 | వెల : 5/-




# వెంకట్రామి రెడ్డి గెలుపు సునాయాసం



## ఏ నోట విన్నా, నలుగురు పెద్ద మనుషులు కూడినా ఇదే మాట..!

## భారీ మెజారిటీతో మెదక్ పార్లమెంట్ స్థానంలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

## వెంకట్రామి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అంటున్న రాజకీయ విశ్లేషకులు

(కస్బా శంకర్ రావు, చీఫ్ ఎడిటర్, ప్రభాత సూర్యుడు)

మొదటి నుండి ఉమ్మడి మెదక్ జిల్లాలో కంచుకోటగా ఉన్న బిఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఉన్నటువంటి ఏడు అసెంబ్లీ స్థానాల్లో మెదక్ మినగా మిగిలిన ఆరు స్థానాల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఒక్క మెదక్ అసెంబ్లీ నియోజకర్గంలోనే తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయినప్పటికీ., అక్కడ కూడా బిఆర్ఎస్ బలంగానే ఉంది. గజ్వేల్‌లో కెసిఆర్ ఆశీర్వాదం, సిద్దిపేట్‌లో ట్రబుల్ షూటర్ హరీష్ రావు కరిష్మా, దుబ్బాకలో కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రభంజనం, సంగారెడ్డిలో చింతలేని చింత ప్రభాకర్ మద్దతు , పటాన్‌చెరులో గూడెం మహిపాల్ రెడ్డి మహిమలు, నర్సాపూర్‌లో సునీతమ్మ దీవెనలు, మెదక్‌లో పద్మా దేవేందర్ రెడ్డి ప్రబోధాలు వెరసి ఈ సప్త చాణిక్యుల సహకారంతో మెదక్ పార్లమెంట్ స్థానం పి.వెంకట్రామి రెడ్డి గెలుపు సనాయాసం అవుతుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇది చర్చ మెదక్ నియోజకవర్గంలో మొత్తం వైరల్‌గా మారింది.

రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో మెదక్ పార్లమెంటు నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఐఏఎస్ అధికారి పి.వెంకట్రామి రెడ్డి గెలుపు కు పార్లమెంటు పరిధి లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గా లలో కెసిఆర్ రోడ్ షోలు, బుస్సు యాత్రలతో గెలుపు తేలిపోయిందని ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీయ అనుభవజ్ఞులు, విశ్లేషకులు పేర్కొంటున్నారు. గత ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో గజ్వేల్ నుండి కెసిఆర్, సిద్దిపేట నుండి హరీష్ రావు, దుబ్బాక నుండి కొత్త ప్రభాకర్ రెడ్డి, సంగారెడ్డి నుండి చింతా ప్రభాకర్, నర్సాపూర్ నుండి సునీత లక్ష్మారెడ్డి, పఠాన్ చెరువు నుండి గూడెం మహిపాల్ రెడ్డిలు గెలవడంలో బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనాన్ని చాటింది. ఒక్క మెదక్‌లోనే అతి తక్కువ ఓట్లతో స్థాన్నానిన కోల్పోయినప్పటికీ.. మెదక్‌లో బిఆం ఎస్ క్యాడర్ గాని, నాయకుల కొరత గాని లేదు. మెదక్‌తో కలుపుకుంటే పద్మ దేవేందర్ రెడ్డి సహకారంతో, ఈ సప్త చాణిక్యుల రాజకీయ అనుభవాలతో మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి లక్ష మెజారిటీతో గెలవనున్నాడని తలపండిన రాజకీయ విశ్లేషకులు నిర్థారిస్తున్నారు. ఈ విషయంలో వాస్తవం లేకపోలేదు. ఈసారి పార్లమెంటు ఎన్నికల్లో ముస్లింలను టార్గెట్ చేస్తూ పదేపదే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్రమంత్రి అమిత్ షాలు ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రద్దు చేస్తామని, 'అబ్ కి బార్ 400 పార్' అంటూ కొత్త నినాదాలు ఎత్తుకొని ముస్లింలను భయభ్రాంతులకు గురిచేస్తూ.. ముస్లింలు బిజెపికి వ్యతిరేకంగా

> “నియోజకర్గంలో ఏ ఇద్దరు వ్యక్తులు కల్సినా.. ఊరి సెంటర్‌లో నలుగురు పెద్ద మనుషలు కూడినా.. పొలం గట్టుకాడ అవ్వలక్కలు మాట్లాడుకున్నా.. దోస్తులిద్దరు ఫోన్‌లో ముచ్చటబెట్టినా.. ఒక్కటే మాటా, ఏ నోట విన్నా మెదక్ పార్లమెంట్ స్థానంలో గెలిచేది బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి గెలవడం పక్కా అని తేల్చి చెప్తున్నారు స్థానిక ప్రజలు. ఇదే విషయాన్ని నిర్థారిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు కూడా.”

బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఓట్లు వేస్తారని, దాంతో అదనంగా ఓటు శాతం పెరిగి లక్ష ఓట్లతో పి.వెంకట్రామా రెడ్డి గెలవడం ఖాయమని స్థానికంగా చర్చలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అమలు కానీ ఆరు గ్యారెంటీలతో గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు మాయమాటలు చెప్పి అమలకు సాధ్యం కానీ గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన ఐదు నెలలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిజస్వరూపం తేలిపోయిందని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇస్తామంటూ ప్రజలను మోసం చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ “చోటా బాయ్ బడా బాయ్” మాటల అసలు రంగు ఈ ఎన్నికల్లో తేలిపోనున్నదని చర్చించుకుంటున్నారు. ఇంకా 6 గ్యారంటీల ఆట ఆడుతున్నాడని ఈ ఎన్నికల్లో కాంగ్రేస్‌కు తగిన బుద్ధి చెప్పాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని చర్చ నడుస్తోంది. ఏది ఏమైనా సప్త చాణిక్యుల సంపూర్తి సహకారంతో మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ పి.వెంకట్రామి రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకేనని రాజకీయం ఉద్దండుల విశ్లేషణ.

# ఈటెల గెలుపు కోసం ముదిరాజులంతా ఏకం

## హైకోర్ట్ న్యాయవాది డాక్టర్ సర్దన కిషన్ ముదిరాజ్

హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు



మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఈటెల రాజేందర్ గెలుపే లక్షంగా ముదిరాజులంతా ఏకంకావాలని ప్రముఖ హైకోర్టు న్యాయవాది డాక్టర్ సర్దన కిషన్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ సర్దన కిషన్ ముదిరాజ్ ప్రభాత సూర్యుడు దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ.. తెలంగాణలో 50% పైబడి ఉన్న బీసి వర్గాలలో అత్యధిక ఉన్న ముదిరాజు కులానికి చెందిన మాకు జనాభా ప్రాతిపాధికన తగిన న్యాయం చేయలేకపోతున్నాయని అన్నారు. ఈటెల రాజేందర్‌కు మల్కాజిగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడమే కాకుండా, ఈటెల గెలుపు కోసం ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షాలు తోడ్పడుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. బిజెపి శ్రేణులను ఈటెల గెలుపుకు కృషి చేయాల్సిందిగా కోరడం నిజంగా సంతోషంగా ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఈటెల ముదిరాజ్ బిడ్డల తరపున చురుకుగా పాల్గొని రాష్ట్ర ప్రజల మన్నులను పొందాడని అన్నారు. ఈటెల ఎదుగుదలను ఓర్వలేక కెసిఆర్ ఈటలకు అన్యాయం చేశాడని అన్నారు. మాజీ మంత్రిగా, అసెంబ్లీ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నోసార్లు ఎమ్మెల్యేగా అంచలంచెలుగా ఎదిగిన మన ముదిరాజ్ బిడ్డ ఈటల రాజేందర్‌ను రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఈటల రాజేందర్‌ను గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని హైకోర్టు బిసి న్యాయవాదులు కూడా ఈటెల గెలుపుకే కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఉపాధ్యాయ వృత్తిలో ఉపాధ్యాయ సంఘాల తరపున తెలంగాణ రాష్ట్ర సాధనకై వివిధ రూపాల్లో ఉద్యమించి తెలంగాణ సాధనలో తన వంతు పాత్ర నిర్వహించానని అన్నారు. మల్కాజిగిరి నుండి ఈటెల గెలిస్తే కేంద్రంలో మంత్రి పదవి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థులమైన తాము సిద్ధాంత, బావజాలాలతో సంబంధం లేకుండా లెఫ్ట్, రైట్ భావజాలంతో అందరి కలిసికట్టుగా ఈటెల గెలుపు కోరుతూ..పనిచేస్తున్నామని, ముదిరాజుల అభ్యున్నతి జరగాలంటే బీసిలు, ముదిరాజు వర్గాలు ఏకతాటి పైకి వచ్చి ఈటెల రాజేందర్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.